నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 13 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కేసీఆర్ బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ఈనెల 15న హుస్నాబాద్‌లో జరిగే 'ఆశీర్వాద బహిరంగ సభ' స్థలాన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్, హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్‌తో కలిసి గురువారం పర్యవేక్షించారు. హుస్నాబాద్ పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసే బహిరంగ సభ స్థలం వద్ద హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. సభ సమావేశం వద్ద ఏర్పాట్లపై పార్టీ నేతలతో సమీక్షించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-వెల్దుర్తి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని రామంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ అన్నారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు గురువారం వెల్దుర్తి మండల పరిధిలో శంషారెడ్డిపల్లితాండా, చర్లపల్లి తాండాల్లోని బెల్టు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా మద్యాన్ని నిల్వ ఉంచినా.. అమ్మినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటావ ఎన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేందర్, ఎస్సై విజయ్ సిద్ధార్థ, హెచ్‌సీ దుర్గారెడ్డి, ఎల్లయ్య, సిబ్బంది ఉన్నారు.

నార్సింగి : పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గుర్రాల రాణి (భర్త గుర్రాల రామచంద్రం) ఇంటి వద్ద కిరాణా కొట్టు నడుపుతుంది. కిరాణా దుకాణం పేరుతో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తుంది. విషయం తెలుసుకున్న నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ సిబ్బందితో కలిసి గురువారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో దాడి చేసి అక్రమంగా అమ్మకానికి నిల్వ ఉంచిన దాదాపు 30 లీటర్ల మద్యాన్ని స్వాధీన పరుచుకున్నారు.



ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి యువత

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన 20 మంది యువత బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి.. మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఎంపీ ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘు నందన్‌రావు మోస పూరిత మాటలు నమ్మి యువత మోస పోయారన్నారు. బీఆర్ఎస్ పాలనతోనే దుబ్బాక నియోజ వర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి నేడు పార్టీలో చేరుతు న్నట్టు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తదనంతరం బీజేపీ సీనియర్ కార్యకర్త ఆటకారి చంద్రం మాట్లాడుతూ.. ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలుపు కోసం పని చేస్తే తమను పట్టించుకోలేదని వాపోయారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆహర్షితులై, కేసీఆర్‌ని బలపరిచిన దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు.

వాహనాల తనిఖీల్లో భారీగా నగదు పట్టివేత

వెల్దుర్తిలో రూ.12లక్షలు, పెద్దశంకరంపేట్‌లో రూ.6,33,500 స్వాధీనం



నవతెలంగాణ-వెల్దుర్తి, పెద్దశంకరంపేట్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు చేపడుతున్న తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడుతున్నది. గురువారం చేపట్టిన తనిఖీల్లో వెల్దుర్తి, పెద్దశంకరంపేట్ మండలాల్లో రూ.18లక్షలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు.

తూప్రాన్ సిఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చర్లపల్లి గ్రామ శివారులో వెల్దుర్తి ఎస్సై మధుసూదన్ గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి గురువారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో శ్రీరంగం గ్రామానికి చెందిన నాగారం వరలక్ష్మి అనే మహిళ షిఫ్ట్ కారులో రూ.12 లక్షలను ఎలాంటి రసీదులు లేకుండా తరలిస్తు ఉండగా పట్టుకున్నారు. నగదును సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.



అల్లాదుర్గం సీఐ జార్జ్ తెలిపిన వివరాల ప్రకారం.. 161వ జాతీయ రహదారిపై పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి శివారులో ఏర్పాట ుచేసిన పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై బాలరాజ్ ఆధ్వ ర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పిట్లం నుంచి హైదరాబాద్ వెళుతున్న రెండు వాహనాల్లో ఆధారాల్లేని నగదు పట్టుబడింది. ఒక వాహనంలో ఐదు లక్షల 34 వేలు, మరో వాహనంలో రూ.99వేల 500 స్వాధీనం చేసుకు న్నారు. ఈ డబ్బుల ను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని సీఐ తెలిపారు. సంబంధిత బాధితులు సరైన ఆధారాలు చూపించి జిల్లా అధికారుల నుండి తమ డబ్బులు పొందవచ్చన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

దాతల సహకారం మరవలేనిది



నవతెలంగాణ-నంగునూరు

పాఠశాలలో అభివృద్ధికి సహకరించిన దాతల సేవలు మరవ లేనివని ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. గురువారం నంగునూరు మండలం గట్లమల్యాలకు చెందిన పుట్ట పెద్ద ఓజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పుట్ట వెంకన్న విద్యార్థుల అవసరం మేరకు స్వచ్ఛమైన నీరు తాగాలనే ఒక ఆలోచనతో మినీ వాటర్ ప్లాంట్ (ప్యూరిఫైర్)ను ఉన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్బంబగా ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటీ ఉపాధ్యక్షులు ఏడ్ల సోమిరెడ్డి, వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల చారి, సర్పంచ్ తిప్పని రమేష్, ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్వై యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ఇంగే నరేష్, ప్రవీణ్, ఎర్ర బాబు, మధుకర్, యూత్ అధ్యక్షులు బుద్ధి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాల అభివృద్ధితో పాటు పేద వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని వరదరాజ్ పూర్ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండలా ధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి కోసం సీఎం ఎంతో కృషి చేస్తున్నారని, పనిచేసే ప్రభుత్వానికే ప్రజలు ఆదరించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ 62 ఏళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలని ఇంకా అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో ఇటీవల రాచకొండ మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్యతో పాటు పలువురు రజక సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలంలో బాదిత రజక కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశ్యంతో రజక సంఘం తరపున ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచమల్ల సత్తయ్య, కిష్టయ్య, మైసయ్య, బాలయ్య, స్వామి, నాగరాజు, దశరథ, అంజయ్య, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం గురువారం 104వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగం పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖానలో రోగులకు వారి బంధువులకు అల్పాహారం అందజేస్తూ పలువురికి ఆదర్శంగా ముందుకు వెళ్తున్నారన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ లింగం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులుగా విశేష సేవలు అందజేస్తూ రాష్ట్ర సర్జరీ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ లింగంకు శాలువ కప్పి ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మెట్టయ్య, అత్తెల్లి లక్ష్మయ్య, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్‌సంతోష్, నంగునూరి సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, పరమేశ్వర చారి, విరూపాక్ష అజయ్, నాగేంద్రం, ఎల్లం రాజు ఉన్నారు.

'గీస'తో పల్లాకు నెత్తినొప్పి



మేము కావాలో లేదా తను కావాలో తేల్చుకోండి

- పల్లా దిష్టిబొమ్మ కాల్చిన వ్యక్తితో కలిసేదెట్లా?
- గీస పార్టీలో ఉంటే.. మేమే రాజీనామా చేస్తాం
- పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పార్టీ నాయకుల ఒత్తిడి
- ఎటూ తేల్చుకోలేక.. మాట్లాడుకుందామని పల్లా హామీ



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మండల బీఆర్ఎస్‌లో గత కొంతకాలంగా విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మండలాధ్యక్షుడు గీస బిక్షపతి మాట వింటూ మిగతా నాయకులకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో.. అధ్యక్షుడితో విభేదించిన నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఇటీవల పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బలపరుస్తూ ముత్తిరెడ్డి వ్యతిరేక వర్గం మంత్రి హరీశ్ రావుతోపాటు పల్లాను పలుమార్లు కలిశారు. ఎట్టకేలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనగామ అభ్యర్థిగా పల్లాను ప్రకటించడంతో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఊరట లభించింది. మొదటిసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి మల్లన్న ఆల యానికి వచ్చిన క్రమంలో భారీగా కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. అయితే పల్లా మాత్రం మండల అధ్యక్షునికే ప్రాధాన్యత ఇవ్వడంతో కార్యకర్తలంతా అసహనానికి గురయ్యారు.

ఈ నేపథ్యంలో భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించేందుకు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని గీసకు చెప్పి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేయించారు. అయితే గీస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వెళ్ళేది లేదని అంతకుముందే మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు సుమారు 300 మంది ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద సమావేశమయ్యారు. అనంతరం జెడ్పీటీసీ సిద్ధప్పను, ఎంపీపీ భర్త తలారి కిషన్ ను వారి వద్దకు పిలిపించుకొని నాయకుల కార్యకర్తల అభిప్రాయాలను చెప్పారు. మండల అధ్యక్షుడిగా ఉంటూ నాయకుల మధ్య విభేదాలు సృష్టించి ఎమ్మెల్యేకు అందరిని గీస దూరం చేశాడని, అమాయకులపై అన్యాయంగా కేసులు పెట్టించి అనేకమందిని ఇబ్బంది పెట్టాడని చెప్పుకొచ్చారు. వ్యక్తిగతంగా బాగా ఆస్తులు కూడగట్టుకుని కార్యకర్తలను లెక్కచేయకుండా వ్యవహరించిన గీసతో కలిసి పని చేయమని తేల్చి చెప్పారు. మండలాధ్యక్షుడిగా ఉండి పల్లా రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాల్చి.. ఇప్పుడు ముందు ముందు తిరిగితే పల్లా ఎట్లా సహిస్తున్నాడని ప్రశ్నించారు. గీసను పార్టీ నుంచి తొలగిస్తే పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. గీస వ్యవహారంతో పార్టీకి నాయకులు కార్యకర్తలం తా దూరమైతే కాంగ్రెస్ పార్టీకి లాభం జరుగుతుందని చర్చించుకున్నారు. ఒక్కడి కోసం వందల మంది నాయకులను కార్యకర్తలను వదులుకుంటారెమో తేల్చి చెప్పాలన్నారు. ఇన్ని రోజులు సహనంతో ఓపిక పట్టామని ఇప్పుడు తాడోపేడో తేలేవరకు పల్లా తో సమావేశం జరిగేది లేదని కార్యకర్తలు పట్టుబట్టారు. ఒక్కడి కోసం వందల మందిని వదులుకోలేమని మేము మీతోనే ఉంటామని జెడ్పీటీసీ సిద్దప్ప ఎంపీపీ భర్త కిషన్ హామీ ఇచ్చి.. పల్లా సమావేశానికి తీసుకెళ్లారు.

చేర్యాల సమావేశం అనంతరం కొమురవెల్లికి పల్లా వచ్చారు. ఆగ్రహంతో ఉన్న కార్యకర్తలను, నాయకులను సముదాయించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చి బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని కొనసాగించారు. 16న జనగామలో జరిగే కేసీఆర్ బహిరంగ సభను విజయ వంతం చేయాలని ప్రజా ప్రతినిధులను నాయకులను కోరారు. రెవిన్యూ డివిజన్ సమస్యను ముఖ్యమంత్రితో చెప్పి పరిష్కరిస్తానని చెప్పారు. జనగామ మీటింగ్లో వయస్సులో తనకంటే పెద్దవాడైన ముత్తిరెడ్డి కాళ్ల మొక్కితే తప్పేంటని ప్రతిపక్షాలు మాట్లాడిన మాటలకు సమాధానం ఇచ్చారు. 18న పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అందరికీ నచ్చ చెప్పారు. జనగామలో జరిగిన కార్యకర్తల మీటింగ్లో పల్లా, ముత్తిరెడ్డి కలిసి పోయి ఆలింగణం చేసుకున్న స్వీట్లు తినిపించుకున్నా.. నిన్న మొన్నటి వరకు వర్గాలుగా విడిపోయిన వారంతా ఒకే వర్గంగా కలిసి పనిచేయాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించిన కొమురవెల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులైతే గీస బిక్షపతితో కలిసే ప్రసక్తి లేదని తేల్చి చెప్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో తలెత్తితిన ఈ సమస్యకు పల్లా ఎలాంటి పరిష్కారం చూపుతారో 18 వరకు వేచి చూడాల్సిందే.

రెవెన్యూ డివిజన్ సాధించే వరకు ఉద్యమం ఆగదు

- జేపీసీ చైర్మెన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్
- నిరాహారదీక్షలో సీపీఐ(ఎం)నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధించే వరకు ఉద్యమాన్ని ఆపబోమని, అంచలంచెలుగా ఉద్యమాన్ని ఉధృతం చేసి రెవెన్యూ డివిజన్ సాధించుకుని తీరుతామని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేపీసీ చైర్మెన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేర్యాల పట్టణ కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 32వ రోజుకు చేరుకున్నాయి. గురువారం దీక్షలో సీపీఐ(ఎం) జిల్లా, మండల,శాఖ కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న వారికి జేపీసీ చైర్మన్ కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. అనంతరం దీక్షలను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. గత 32 రోజుల నుండి ఈ దీక్షలు కొనసాగుతున్నాయని, దీక్షల పట్ల చేర్యాల ప్రాంత మేధావులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, విద్యావేత్తలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నుండి మంచి స్పందన వస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకులలో రెవెన్యూ డివిజన్ అంశం గురించి ఏమాత్రం స్పందన లేదని, రెవెన్యూ డివిజన్ అంశాన్ని ఎన్నికల వాగ్దానంలో చేర్చుకున్నారన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు, ఈ ప్రాంత ఎమ్మెల్యేకు రెవెన్యూ డివిజన్ అంశంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రోజురోజుకు చేర్యాల ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడుతూ.. అనేక పనులకు వేరు వేరు ప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఇక్కడి ప్రజలకు దాపురించిందన్నారు. ఈ దుస్థితి ఇక ముందు తరాల వారికి రాకూడదని మంచి సంకల్పంతో చేస్తున్న ఈ దీక్షలను కొనసాగించేందుకు చేర్యాల ప్రాంత ప్రజలు మేము సైతం రెవెన్యూ డివిజన్ పోరాటంలో పాల్గొంటామంటూ ముందుకొస్తున్నారన్నారు. ఈ స్పందన రెవెన్యూ డివిజన్ సాధించుకోవడానికి నాంది అని, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ ఉద్యమాన్ని వివిధ పోరాట రూపాల ద్వారా ముందుకు తీసుకుపోతామని, రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ ఉద్యమంలో కలిసి వస్తున్న వారందరికీ ఉద్యమ అభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,బండకింది అరుణ్ కుమార్, బద్దిపడిగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, సనాది భాస్కర్,దాసరి ప్రశాంత్, రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, చేర్యాల పటణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, నూర్ బి, రంజిత్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు చందు, బక్కెల్లి బాలకిషన్, గొర్రె శ్రీనివాస్, నాగపురి కనకయ్యతో పాటు తదితరులు సంఘీ భావం తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా దీక్షా శిబిరాన్ని తొలగించాలని, కోడ్ ఉల్లంఘించవద్దని ఎస్సై భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో తారీక్ అన్వర్ శిబిరం వద్దకు వచ్చి కోరడంతో.. ఈ రిలే నిరాహార దీక్షలను జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, జేపీసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ సీపీఐ(ఎం) కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు.



ఘనంగా బతుకమ్మ వేడులు..

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్ ప్రజ్ఞాపూర్‌లో బతుకమ్మ వేడుకలను విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులను ధరించారు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను చేసి బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నా రెడ్డి, డైరెక్టర్ థామస్‌రెడ్డి, ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి, రాయప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కనికరం లేని కాంట్రాక్టర్‌లు





నవతెలంగాణ-సిద్దిపేట

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి పనుల కోసం వచ్చిన కూలీల పట్ల కాంట్రాక్టర్లు కనికరం లేకుండా ఉంటున్నారు. మధ్యవర్తుల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి పది నుండి 50 మంది వరకు కూలీలను పట్టణంలోని కొంత మంది కాంట్రాక్టర్లు మాట్లాడుకొని తమ వద్ద పనిచేయుచుకుంటున్నారు. బతుకుతెరువు కోసం వచ్చిన ఇతర రాష్ట్ర కూలీలు తమ కాంట్రాక్టర్ ఎక్కడ చెప్తే అక్కడ నివాసం ఉంటూ, ఆ ప్రాంతం నుండి పని ప్రదేశానికి ట్రాక్టర్లు, లారీలు, చిన్న ఆటోలలో ప్రమాదకరమైన ప్రయాణాలు చేస్తూ వెళ్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలకు ఆ రాష్ట్రాల లేబర్ కార్డు కానీ, అక్కడ లేకుంటే పని ప్రదేశంలో ఆ రాష్ట్ర లేబర్ కార్డును ఇప్పించాల్సిన బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్ ఉంటుంది. కానీ కాంట్రా క్టర్ వాటిని పట్టించుకోవడం లేదు. నెల నెలా జీతాలు తీసుకుంటున్న అధికారులు కూడా వారి గురించి ఆలోచిం చడం లేదు. దీంతో కాంట్రాక్టర్‌లు పని ప్రదేశాలలో ఏదైనా ప్రమాదాలు జరిగితే గుట్టుచప్పుడు కాకుండా వారి రాష్ట్రంలోకి తిరిగి బాధితులను కొంత అమౌంట్ ఇచ్చి పంపించేస్తున్నారు.

ఏ అధికారి పట్టించుకోవాలి..

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను లేబర్ , పోలీసుల, రెవెన్యూ అధికారులా ఏ అధికారి పట్టించుకో వాలని ప్రశ్న వస్తున్నది. రోడ్లమీదనే వాహనాలలో కిక్కిరిసి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను తీసుకపోతున్న ఇప్పటివరకు కేసులు నమోదు కాలేదని తెలుస్తున్నది. వచ్చిన కూలీలకు లేబర్ కార్డు ఉందా లేదా అని అధికారులు తనిఖీ చేసినట్లు దాఖలాలు లేవు. పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే అధికారులు చర్యలు తీసుకున్నట్లు దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పని కోసం వచ్చిన వారిని సముచిత సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మానవతావాదులు కోరుతున్నారు.

వైద్యం వికటించి మహిళ మృతి

- ఆసుపత్రి ఎదుట మృతురాలి బంధువుల, గ్రామస్తుల ఆందోళన
- మృతదేహాన్ని సదరు ఆసుపత్రికి తరలిస్తుండగా అడ్డుకున్న పోలీసులు
- పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలింపు



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం వికటించి మహిళ మృతి చెందింది. విషయం తెల్సుకున్న మృతురాలి బంధువులు, గ్రామస్తులు సదరు ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మల్లమ్మ(41) కడుపు నొప్పితో బాధపడుతూ.. రెండ్రోజుల క్రితం పట్టణంలోని మాతృశ్రీ ఆసుపత్రిలో చేరింది. వైద్యులు గురువారం ఆమెకు చికిత్స చేస్తున్న క్రమంలో ఆపరేషన్ వికటించింది. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా ఆమె కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మాతృశ్రీ ఆసుపత్రికి తరలిస్తుండగా.. పోలీసులు అడ్డుకొని పంచనామా నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెల్సుకున్న కొందరు మృతురాలి బంధువులు, గ్రామస్తులు మాతృ శ్రీ ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. కాగా మృతురాలి భర్త శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఉచిత విద్యుత్ పేరుతో మోసం..



నవతెలంగాణ-కోహెడ

ఉచిత విద్యుత్ పేరుతో రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదమరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతులకు ఉచిత విద్యుత్ పేరుతో మోసం చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజులలో బీఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూనే గెలిపించండి


- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-సదాశివపేట

బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో మెరుగైన వేతన ఒప్పందం, ఉద్యోగ భద్రత కోసం నిత్యం కార్మికులకు అందుబాటులో ఉండే సీఐటీయూ కార్మిక సంఘాన్నే గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నందికంది గ్రామ శివారులో గల బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో నేడు(శుక్రవారం) కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నందికందిలో గురువారం సీఐటీయూ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది కేవలం సీఐటీయూ మాత్రమే అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికీ అనేక పరిశ్రమల్లో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలు చేస్తూ.. ఉద్యోగ భద్రత సాధిస్తూ కార్మిక వర్గానికి దిక్సూచిగా సీఐటీయూ నిలిచిందన్నారు. ఇప్పటికే బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో బీఎంఎస్ నాయకత్వం మోసపూరితమైన అగ్రిమెంటు చేసిందని ఆరోపించారు. కార్మికుల హక్కులను యజమాన్యానికి తాకట్టు పెట్టిందన్నారు. కార్మికుల సంక్షేమం కేవలం సీఐటీయూతోనే సాధ్యమవుతుందన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బీరం మల్లేశం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్, నాయకులు ఎన్ మల్లేశం, బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి శ్రీనివాస్, వీరేశం, సంజీవరావు, వి.శ్రీనివాస్, జనార్ధన్, శేఖర్, పద్మారావు, సాయిలు, విజయ్, చందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇండ్ల నిర్మాణం ఆపాలి



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్ వెంకటొరె డ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి సంబంధించిన సర్వే నం.417, 418లలో గల భూమిలో అక్రమంగా కొందరు ఇండ్ల నిర్మాణం చేస్తు న్నారని ఆరోపించారు. గతంలో ఆ స్థలాన్ని తాము అధికా రులతో సర్వే చేయించగా.. అందులో ఏలాంటి నిర్మాణాలు చేపట్టిద్దని తీర్మానించి హద్దులు పాతారన్నారు. కానీ అక్రమార్కులు అడ్డూ అదుపు లేకుం డా నిర్మాణాలు చేస్తున్నా రన్నారు. వెంటనే ఆ స్థలంలో జరిగే ఇంటి నిర్మాణాన్ని ఆపాలని కోరారు. తమ దగ్గరున్న ఆధారాలతో తహసీల్దార్, దుబ్బాక ఎస్ఐ, పంచాయతీ సెక్రటరీలకు వినతి పత్రం అందించామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాలెంల నర్సరెడ్డి, వార్డు మెంబర్ బాలెంల రామచంద్రారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలెంల భాస్కర్ రెడ్డి, యాడరం రాజు గౌడ్, బోల్గం ప్రవీణ్ గౌడ్,నాగరాజు, నవీన్‌రెడ్డి, శంకర్, నగేష్, నజీర్ తదితరులున్నారు.

PUBLIC NOTICE

I, the undersign state that my client Sri.Lanka Teja Venkat,S/o. Lanka Niranjana Rao, aged 28 years,Occ: Employee, R/o. H.No. 10-125, TadigadapaDonka Road, Kammila Venkata Swami Street, Yanamalakuduru, Krishna (Dist). Andhra Pradesh- 520 007, (AADHAR NO.2216 5907 6774)., and have entered into agreement of sale withSri. Addanki Venkata Subrahmanya Srinivas, S/o. Addanki MadhavaSastry, Aged about 55 years, Occ:Pvt.Service, R/o. H.no. 2-2-23/49/1, Bagh Amberpet, SBH Colony,Amberpet, Hyderabad- 500 013., T.S. (AAdhar no.3815 5635 5436) pertaining to an Open Plot bearing No. 38, in Sy No.246/^A, 246^B,246^C,246^D,246^E,246^F,247^A,247^B,247^C,247^D,247^E,247^F,282,282^C2,282^C3,282^C4,282^5, AND 283, admeasuringarea 200.00 Square yards or 167.2 Sq. Mtrs., approved HDMA Layout vide HMDA Lay permit No. 000104/LO/PLG/HMDA/2019, dated 04/05/2019,issued by HMDA,situated at CHIYKUL Village,Patancheru Mandal, Sangareddy District.,T.S.and bounded by: NORTH: Plot No. 39. SOUTH: Plot no.37, EAST: Plot no.54, WEST:30-0' Wide Road and our client had paid an Advance Amount Rs.10,00,000/- dated 27/09/2023 as a part-Sale Consideration. In this regard, I had given a general public notice on 13th October, 2023 in Nava Telangana Daily newspaper and since then I have not received any objections from the general public.

Hence I state that there was no objection made for the above stated publications from any of the general public.

KAMATAM SHANKARAIAH
ADVOCATE
R.C.Puram, Hyderabad
Cell: 944004 4548.

స్వయం ఉపాధి శిక్షణ కోసం ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగులకు స్వయం ఉపాధి శిక్షణ స్టడీ సర్కిల్ నిర్వహణ కోసం ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింత ప్రభాకర్‌కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నియోజకవర్గ కమిటీ సభ్యులు గురు వారం వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. భవనం కేటాయింపు కోసం విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిం చి.. భవన కేటాయింపులో తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు మాణిక్ ,జిల్లా అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి భస్వరజ్ వికలాంగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నరసింహులు మృతి తీరని లోటు



నవతెలంగాణ-జహీరాబాద్

ఉపాధ్యాయుడు నరసింహులు మృతి సమాజానికి తీరని లోటు అని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు కక్కరవాడ నరసింహులు మరణించిన విషయం తెలుసుకుని.. గురువారం బర్దిపాడ్ గ్రామంలోని ఆయన స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, సర్పంచ్ అబ్రహం, ఎంపీటీసీ శంకర్, మమిడిగి సర్పంచ్ చంద్రన్న, నాయకులు ఇబ్రాయేల్ బాబీ, చిన్న పెంట రెడ్డి లక్ష్మారెడ్డి, సంగారెడ్డి లాలన్న, దుర్గప్ప తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సుభాష్‌రావు గురువారం జిల్లా కలెక్టర్ శరత్‌ను కలిశారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసినట్టు ఆయన తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని హమాలీ కాలనీ ఫరీద్నగర్‌కు చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాజా మియా, ఉగ్గేల్లి రాములు, జమీల్, అక్బర్, శుక్ల వర్ధన్ రెడ్డి, జాఫర్, అనంత నవీన్ కుమార్ ట్రైలర్ రహీం, అక్బర్, సమీ, రషీద్, అల్తాఫ్, ఖాదర్ పర్వేజ్ రోజా భాయ్, సలీం, అలీ తదితరులు పాల్గొన్నారు.



సోలక్‌పల్లిలో గడపగడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్‌పల్లి, ఇమామ్‌నగర్ గ్రామాల్లో ఆరు గ్యారెంటీల హామీల కరపత్రాలతో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగు రమేష్, పార్టీ మండలాధ్యక్షుడు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

నేడే ఖదీర్ బాబా ఉర్సు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రాంతంలో గల ఖదీర్ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాన్ని నేడు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు మహమ్మద్ వికార్ తెలిపారు. సజ్జాద్ నాషిన్ హజ్రత్ డా. ముహమ్మద్ మజుదిన్ షా కష్మియా మిలానీ చిస్తీ, హజ్రత్ సూఫీ హజ్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ షా కష్మియా సీలానీ చాస్నీ, ఖాద్రీ యొక్క ఉర్స్ షరీ ఫ్ నేడు(శుక్రారం) ఈ కార్యక్రమం జరుపుకుంటారు. కాగా సజ్జాద్ నాషిన్, దర్గా ఖాదిర్ బాబా ఇంటి నుంచి గంధం తీయనున్నట్టు చెప్పారు. రాత్రి 10:00 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుందన్నారు. ఫజ్ర్, ఖురాన్, సలాం, ఫాతిహా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు .

ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికే హ్యాట్రిక్ విజయం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తారని మాజీ ఎంపీటీసీ సభ్యులు ముజామిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఖేడ్‌లో అనేక విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్‌తోపాటు.. సీసీరోడ్లు, సీసీడ్రైన్లు, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, బసవేశ్వర ఎత్తిపోతల పథకం లాంటి ఎన్నో బృహత్తర పథకాలు పూర్తి స్థాయిలో ఇక్కడ అమలు చేశారన్నారు. నారాయణఖేడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని.. కాబట్టి వచ్చే ఎన్నికల్లో మరోమారు భూపాల్‌రెడ్డినే ప్రజలు ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని గ్రామాలభివృద్ధికి రాష్ట్ర అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని.. కాబట్టి వచ్చే ఎన్నికల్లో ఈ అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టాలని ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడవసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. పటాన్చెరువు నియోజకవర్గంలో గూడెం మహిపాల్ రెడ్డి గ్రామ గ్రామాన చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించారన్నారు. తమ మండలం నుంచి ఆయనకు అత్యధిక మెజార్టీ ఇస్తామన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధిలో డైనమిక్ ఎమ్మెల్యేగా పేరుపొందిన గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీ పట్టివేత

నవతెలంగాణ-జోగిపేట

175 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ లారీని పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎస్సై అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎంహెచ్26ఏడీ0498 అనే నెంబర్ గల లారీలో డ్రైవర్ రియాజ్ ఖాన్, క్లీనర్ సయ్యద్ అంజాద్‌లు గురువారం ఐడీఏబొల్లారం నుంచి నాందేడ్‌కు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. అయితే నమ్మదగిన సమాచారం మేరకు సంగుపేట్ గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఆ లారీ పట్టుబడింది. ఈ లారీలో 380 బ్యాగుల్లో 175 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ బియ్యం విలువ సుమారు రూ.2,10,000 ఉంటుందన్నారు. కాగా డ్రైవర్ రియాజ్ ఖాన్, క్లీనర్ సయ్యద్ అంజాద్ మరియు యజమాని సయ్యద్ హకీమ్‌లపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నడుచు కోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి కలెక్టర్ శరత్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, ఎన్నికల కమిషన్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన వివిధ పనులలో గ్రౌండింగ్ అయి పనులు జరుగుతున్నట్లైతే, అట్టి పనులను చేయ వచ్చని, కొత్త పనులను, కొత్తగా గ్రౌండింగ్ చేయకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. ఆయా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారీగా వివిధ పథకాలలో చేపట్టిన పనులు, పూర్తి అయినవి, ప్రారంభమై పురోగతిలో వున్నవి, ఇంకా గ్రౌండింగ్ కానీ పనుల వివరాలను వెంటనే అందిం చాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంప్ ఉండాలని, తాగునీటి సరఫరా సమ స్యలు ఉన్నట్లయితే రెండ్రోజుల్లోగా ఆయా రిపేర్లు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఇంజనీరింగ్ శాఖల ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఏఈలు, డీఆర్ఓ నగేష్, ఆర్డీవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెరిగిన గణాంకాల ప్రాధాన్యం





నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రస్తుత ప్రపంచంలో గణాంకాల ప్రాధాన్యం బాగా పెరిగిపోయిందని, ఏ రంగంలో చూసినా గణాంకాల ఆవశ్యకత తప్పనిసరిగా మారిందని అమెరికాలోని శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ అప్లైడ్ ప్రాబబిలిటీ విభాగ విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జే.ఎస్. రావు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'గణాంకాలు కొన్ని విహారాలు' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నేటి సమాజంలో అనువర్తిత గణాంకాలు విస్తృత ంగా ఉన్నాయని గణాంక రంగంలో నిపుణుడైన ప్రొఫెసర్ రావు చెప్పారు. ప్రపంచాన్ని మార్చే పరిణామాలను కనుగొని అమలు చేయడానికి గణాంక నిపుణులు తెర వెనుక నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. డేటా మైనింగ్, బిజినెస్ అనలిటిక్స్, యాక్చురియల్, ఫైనాన్షియల్ మోడల్స్, వచన-దృశ్య విశ్లేషణ (టెక్స్-ఇమేజ్ అనాలిసిస్) వంటి వివిధ రంగాలకు గణాంకాల వినియోగం విస్తరించినట్టు తెలిపారు. వాస్తవ ప్రపంచంలో గణాం కాల పాత్ర ఈ నిర్దిష్ట రంగాలకు మించిన దని, ఇది విశ్వవ్యాప్తంగా ప్రభుత్వ కార్యక లాపాలలో కీలక భూమిక పోషిస్తోం దన్నారు. ముఖ్యంగా ప్రజా భద్రత, ఆరోగ్య సంరక్షణ మెరుగుదల, వివిధ విభాగాల్లో జ్ఞాన పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఏదైనా ముఖ్యమైన రం గంలో పరిశోధకు లకు గణాంక మద్దతు ప్రాముఖ్యతను ప్రొఫెసర్ జేఎస్‌రావు నొక్కిచెప్పారు. నేటి డేటా ఆధారిత ప్రపంచంలో, గణాంకాలను అన్వయించడమనేది సమాజం లోని ప్రతీ అంశాన్ని స్పృశించే నిత్య వాస్తవికతగా పేర్కొన్నా రు. గణాంకాల రంగం శతాబ్దాలుగా ఉన్నప్పటికీ, ఆధునిక గణాంక వేత్తల వినూత్న పరిష్కార విధానాల కారణంగా ఇటీవలి సంవత్సరాలలో దాని ప్రభావం గణనీయంగా విస్త రించినట్టు డాక్టర్ రావు, చెప్పారు. కాగా, అతిథిని గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు స్వాగతించి, ఆయన నైపుణ్యాలను 'పంచుకునేందుకు గీతం విచ్చేసిన ందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా మాటీ మేరా దేశ్



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ కళాశాల విద్యాశాఖ మరియు జాతీయ సేవా పథకం ఉస్మానియా యూనివర్సిటీ వారి ఉత్తర్వుల మేరకు సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం గురువారం అను ఉత్తేజకరమైన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలోని జాతీయ సేవా పథకం రెండో విభాగ అధికారి డాక్టర్ డి.పద్మ విద్యార్థులకు ఎలా సేవ చేయాలో సోదాహరణంగా వివరించారు. ఆ తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తాడేపల్లి పతంజలి ఆధ్వర్యంలో 'మేరా మాటీ మేరా దేశ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలకు సంబంధించిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-జిన్నారం

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిన్నారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ హెచ్చరించారు. మండలంలోని కాజిపల్లి 181 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టాలని చూస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని గుర్తించి కూల్చివేశారు. ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంగం మండలంలోని జీర్లపల్లీ గ్రామ కాంగ్రెస్ వార్డు మెంబర్లు, 15 మంది నాయకులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయ ఆవరణలో వారు గులాభి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బేవరేజెస్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ సర్పంచ్ వెంకటేశం, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డీ, ప్రభు పటేల్, నాగేందర్ పటేల్.. పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్ తెలుగు లింగయ్య, కిష్టపురం నర్సింహులు, పోతరి సమేల్, దొమ్మరి నర్సింహులు, బెగరి బాలప్ప, బెగరి రాములు, బెగరి వంశిధర్, చెల్మెడ సమ్మయ్య, దేవయ్యా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి అల్లాపూర్ ఉపసర్పంచ్, బీజేపీ నాయకులు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కొల్కూరి శంకరయ్య ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మణెమ్మ, వార్డు మెంబర్లు ఆగమయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బేగరి మాణయ్యతోపాటు 50మంది బీజేపీ నాయకులు, తాటిపల్లి గ్రామానికి చెందిన రైతుబంధు మాజీ అధ్యక్షుడు కళ్లారెడ్డి గురువారం మాజీ డిప్యూటీ సీఎం, సీడబ్ల్యూసీ మెంబర్ దామోదర్ రాజనర్సింహా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి రాజనర్సింహా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి 6 గ్యారంటి పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీలో చేరిన వారిలో హరిజన్ బాలయ్య, మొగులయ్య, కొల్కూరి మొగులయ్య, కాశ మాణయ్య, కాశ లింగయ్య, చాకలి శంకరయ్య, చాకలి మహిపాల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీలు రాంరెడ్డి, రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, యాదయ్య, తాటపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు నర్సింహ్మా గౌడ్, నరేందర్ గౌడ్, రహీం, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీడీఎస్‌యూ 49వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) 49వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఐబి వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. జార్జిరెడ్డి, శ్రీపాద, శ్రీహరి, జంపాల చంద్రశేఖర్ లాంటి విద్యార్థుల త్యాగంతో పీడీఎస్‌యూ ఏర్పడిందన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున గల ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా.. కుల మతాలకు ఆదిపత్య వర్గాలు చేసే దాడులకు వ్యతిరేకంగా 'జీనా ఐతో మర్‌నా సీకో.. కదం కదం ఫర్ లడ్ నా సీకో' అనే నినాదంతో పీడీఎస్‌యూ ఆవిష్కృతమైందన్నారు. నేటికీ 49 గడిచి 50 ఏండ్లలోకి పీడీఎస్‌యూ అడుగుపెడుతున్నదన్నారు. నాటి నుంచి జార్జిరెడ్డి చూపెట్టిన బాటలో 'చదువుతూ.. చదువుకై పోరాడు' అని నినాదంతో ముందుకు సాగుతున్నదన్నారు. అసమానతలు లేని సమ సమాజ కోసం.. శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంగా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా, నాయకులు మల్లేశ్వరి, శివ ,డివిజన్ నాయకులు సమీ, సిద్దేశ్వర్, ఆనంద్ ,శ్రీనిధి , వందన, సంధ్య, ఆకాష్ ,ప్రవీణ, శ్రీకాంత్ ,అస్లాం, నవీన్, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చాటాలి



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులు తమ సత్తా చాటాలని రాష్ట్ర ముదిరాజ్ మహా సభ పోలిట్ బ్యూరో సభ్యుడు బి. నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజు కులస్తులను ఆయా పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటు న్నాయన్నారు. ముదిరాజులు ఐక్యంగా ఉండి రాజ్యాధికార సాధన కోసం ఏకతాటి పైకి రావాలన్నారు. ఈనెల 8న హైదరాబాద్లో జరిగిన ముదిరాజుల గర్జనకు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ముదిరాజ్ కులస్తులు తమ ఐక్యతను చాటారని, ఈ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని సీఎం కేసీఆర్‌కు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా.. ఇప్పటివరకు స్పందనలేదన్నారు. ముదిరాజుల బలం ఎక్కువగా ఉన్న ఆయా నియోజక వర్గాల్లో పార్టీలు టికెట్లు ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలవాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ కులస్తులను గుర్తించి ఆయా పార్టీలు టికెట్లు ఇచ్చి సముచిత న్యాయం చేయాలని.. లేని పక్షంలో ముదిరాజుల బలమేంటో వచ్చే ఎన్నికల్లో నిరూపిస్తామన్నారు.

ఊట్లలో ఎన్ఎంఆర్ శ్రేణుల సమావేశం



నవతెలంగాణ-జిన్నారం

వచ్చే ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని ఊట్ల, దాదిగూడెం గ్రామాల్లో గురువారం ఎన్ఎంఆర్ శ్రేణులు సుంకర బోయిన మహేష్ నేతృత్వంలో నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా క్రియాశీలక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు











నవతెలంగాణ-జహీరాబాద్

సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని కృష్ణవేణి పాఠశాలల ఎండి అశోక్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్‌లో గల కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన బతుకమ్మ సంబురాలను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకు రాళ్లు ఏర్పాటుచేసిన రకరకాల బతుకమ్మలను.. నృత్యాలను తిలకించి వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గజ్జల లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో గురువారం బతుకమ్మ సంబురాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా చేపట్టడం విధితమే. నేటి(శుక్రవారం) నుంచి విద్యార్థులకు బతుకమ్మ పండుగ సెలవులు మొదలవుతుండడంతో.. ముందస్తుగా పాఠశాలల్లో విద్యార్థులు బతుమక్మ సంబురాలు జరుపుకున్నారు. వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలు పేర్చి, ఆటా పాటలతో తెలంగాణ ఖ్యాతిని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నాగన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలోని సాయి కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రణీతరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాములు, చైర్మెన్ సంగమణి తదితరలు పాల్గొన్నారు. అలాగే స్థానిక కేంబ్రిడ్జ్ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు జరిపారు. ఈ కార్యక్మంలో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా విద్యార్థినులు బతుకమ్మ ఆడుతూ, కోలాటంలతో సందడి చేశారు. డాన్స్‌తో ఆకట్టుకున్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు ఆటలతో ఉత్సాహంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఊరేగింపు కార్యక్రమం చేప ట్టారు. అంతకు ముందు పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టే విధంగా పువ్వుల పండుగ ప్రతిబింబమైన బతుకమ్మను రంగురంగుల పువ్వులతో పేర్చి విద్యార్థినులు బతుకమ్మ ఆకారంలో ప్రత్యేకంగా చేసిన నృత్యాలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ సంప్రదాయానికి చిహ్నమైన బతుకమ్మ సంబరాలను ఆనందభరితంగా నిర్వహించడం పట్ల పాఠశాల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని తాటిపల్లిలో గల యునైటెడ్, ఎస్‌వీఆర్ పాఠశాలల్లో విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా రకరకాల రంగుల పువ్వులతో బతుకమ్మను అందంగా అలంకరించి పాఠశాలకు తీసుకువచ్చారు. విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.

నవతెలంగాణ

3

మెదక్

శుక్రవారం | 13 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

నవతెలంగాణ- కొల్చారం



ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలి ఎస్సై మహ్మద్ గౌస్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని, కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లినచో ఆధారాలు చూపించాలని లేకుంటే సీజ్ చేస్తామన్నారు. అదేవిధంగా అక్రమ మద్యం నిల్వలు, ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఇప్పటికే మండలంలో రెండు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు లేని వారు స్థానిక తహశీల్దార్‌ను సంప్రదించాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో విద్వేష పూరిత, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమకు సహకరించాలని కోరారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్





మెదక్ జిల్లాలోని ఈవీఎం గోదామును గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి తనిఖీలో భాగంగా గురువారం కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచి తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అనుకోని రీతిలో ప్రమాదాలు సంభవించిన సమయాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన అగ్నిమాపక సామగ్రి, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు హర్దీప్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి

నవతెలంగాణ-టేక్మాల్



అడవి పందుల బారి నుంచి వరి పంటను రక్షించుకోవడం కోసం పొలానికి విద్యుత్ కంచెను ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన వ్యక్తికే విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని టేక్మాల్‌లో చోటు చేసుకుంది. అన్నారం జనార్ధన్(41) మంగళవారం రాత్రి వరిపై కాపలా కోసం వెళ్లగా విద్యుత్ సరఫరా తలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రాజమ్మ ఎంతసేపక్క తన భర్త రాకపోవడంతో పొలం వద్దకు వెళ్లి చూడగా మిగతాజీవిగా పడి ఉన్నాడు. పొలానికి కంచె వేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వగా, విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడని రాజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు లకావత్ రమేష్ నాయక్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ టికెట్‌ను ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఇవ్వకుంటే తాను నర్సాపూర్ నుంచి తాను ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లకావత్ రమేష్ నాయక్ తెలిపారు. మచ్చలేని నాయకుడిగా పేరున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బిఆర్ఎస్ అధిష్టానం టికెట్ ప్రకటించకుండా వాయిదా వేయడం సరికాదన్నారు. తన కులానికి చెందిన గిరిజన ఓట్లు నర్సాపూర్ నియోజకవర్గంలో సుమారు 50 వేలు ఉంటాయన్నారు తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటే నర్సాపూర్ నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సునీతారెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



మండల కేంద్రంలో కొల్చారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముత్యం ప్రవీణ్ తల్లి అన్నపూర్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు వెన్నంటి ఉండి ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆమె వెంట జెడ్పీటీసీ మేఘాల సంతోష్, మాజీ అధ్యక్షులు దేవన్నగారి శేఖర్, స్థానిక సర్పంచ్ ఉమా రాజ గౌడ్, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్ల ప్రభాకర్, ఎండుగుల కృష్ణ, ఉప సర్పంచ్ చెన్నయ్య తదితరులు ఉన్నారు.

రుక్మాపూర్‌లో మహిళ సంఘం రైతులకు పొలంబడి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ హైటెక్ సీడ్ కంపెనీ సాయంతో గురువారం రుక్మాపూర్ గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించి బీరకాయ పంటలో వచ్చే తెగుళ్ల వంటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సెహగల్ ఫౌండేషన్ సమస్త ప్రతినిధి మాట్లాడుతూ ఫౌండేషన్ వారు ఇచ్చిన బీరకాయ విత్తనాల కంట్రోల్ ప్లాట్‌లో గమనించిన తేడాలను పంటలో చేపట్టిన సస్యరక్షణ చర్యలు గురించి మహిళల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, అఖిల్ ,శ్రవణ్ కుమార్, మహిళా రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వారికే ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-రేగోడు



అభివృద్ధి చేసిన వారికే ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రేగోడులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్కరికి అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించిందన్నారు. కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, పార్టీ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచులు రవీందర్, బాదనపల్లి నర్సింలు రమేష్, సిద్ధారెడ్డి, విజయలక్ష్మి గురునాథ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మోతిజుద్దీన్, ఎంపీటీసీ నర్సింలు నాయకులు సర్దార్ పటేల్, బాబా, కృష్ణమూర్తి యాదవ్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయే

నవతెలంగాణ-దుబ్బాక



ఈసారి ఎన్నికల్లో దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయేనని బీఆర్ఎస్ అక్బర్‌పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. గురువారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. అబద్దపు హామీలు ఇచ్చి గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. గత పాలకులు దుబ్బాకను ఏనాడు పట్టించుకోలేదని, ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాకే దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఈసారి దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండా గెలిచేది కొత్త ప్రభాకర్ రెడ్డి అని స్పష్టం చేశారు.

బీఎస్సీ నర్సింగ్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-సిద్దిపేట



న్యూ జనరేషన్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు నిమ్స్, సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో సీట్లు సాధించడం అభినందనీయమని న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాయిని మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లహరి నిమ్స్ కళాశాలలో, అనూష, శ్రీవిద్యలు సీట్లు సాధించారని, వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ భవాని, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి మిరుదొడ్డి ఉప సర్పంచ్

నవతెలంగాణ-మిరు దొడ్డి



24 గంటలు గడవక ముందే మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఉప సర్పంచ్ కనకరాజు బీజెపి పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కనకరాజు మాట్లాడుతూ తాను తెలంగాణ ఉద్యమ కుటుంబంలో పుట్టిన వ్యక్తినని, ప్రాణం పోయిన వేరే పార్టీకి పోయేదే లేదని, కానీ బుధవారం మిరుదొడ్డిలో శివాజీ విగ్రహం నుంచి హై స్కూల్ రోడ్డు కోసం అడగడానికి పోతే కండువా కప్పి పార్టీలో చేరానని నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆయన వెంట సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి బాబు రెడ్డి పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కైన మున్సిపల్ అధికారులు

- మున్సిపల్ సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి
- గుడిసెల బాధితులకు నష్టపరిహారం అందించాలి
- కూల్చేసిన ఇళ్లను సందర్శిస్తున్న సీపీఐ(ఎం) నేతలు







నవతెలంగాణ-మెదక్

రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై నిరుపేదల గుడిసెలను కూల్చేసిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం మెదక్ పట్టణంలోని హమాలి కాలనీలో పేదల గుడుసెలను అధికారులు కూల్చేసిన ప్రాంతాన్ని సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కమిటి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కూల్చివేతకు కారణమైన మున్సిపల్ సర్వేర్‌ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు లేని వారికి ఇండ్ల కోసం జాగలిచ్చి పట్టాలిచ్చిన తర్వాత తెలంగాణ వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కలిసి అధికారులు దౌర్జన్యాలకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కొంతకాలంగా హైదరాబాదులో పని చేసేందుకు వెళ్ళి తిరిగి వచ్చిన లబ్దిదారులు గత ఆరు నెలలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న క్రమంలో మున్సిపల్ అధికారులు వచ్చి కూల్చివేయడం సరైన పద్ధతి కాదన్నారు. మున్సిపల్ అధికారులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పేదల గుడుసెలను ఎలా కూల్చారని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై పేదల గుడుసెలను కూల్చారన్నారు. పేదల ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. పేదలకు, హమాలీ కార్మికులకు1992 లో అసైన్డ్ కమిటీ ద్వారా పేదలకు 5.31గుంటల భూమి కేటాయించారన్నారు. 1995 సంవత్సరం మున్సిపల్ లేఅవుట్ ద్వారా 114 ప్లాట్లు కేటాయించారన్నారు. 44 మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. మున్సిపల్ అధికారులు గతంలో 44 రూములను కూల్చాలని ప్రయత్నించారన్నారు. పేదలపై మున్సిపల్ అధికారులు బెదిరింపులు ఆపకపోతే పేదలు తిరగబడతారని హెచ్చరించారు. పేదల పక్షాన సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, బసవరాజు, జిల్లా కమిటీ సభ్యులు గీత నాయకులు లచ్చగౌడ్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలకు సమాచార శాఖ నిర్ధారించిన రేట్లను పరిగణంలోకి తీసుకుంటాం

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, రేడియోలలో ప్రకటనలకు సమాచార శాఖ నిర్ధారించిన రేట్లను పరిగణంలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ అభ్యర్థి ఖర్చుపై ఎన్నికల నియమావళి సెక్షన్ డి లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, ఆ మేరకు రోజు వారి ఖర్చు వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. అభ్యర్థి చేసిన ప్రతి ఖర్చును లెక్కల్లో చూపాలన్నారు. వివిధ సెక్షన్ల క్రింద ఏమేమి ఖర్చు చేస్తే ఎలా లెక్కిస్తారని వివరించారు. సభలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి పొందాలని, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిన అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్ల ముద్రణకు సంబంధించి అనుమతి పొందాలని, ముద్రాణా సంస్థలు ఎన్ని ప్రతుల్లో ముద్రించారో, ప్రింటర్ పేరు, మొబైల్ నెంబర్ పొందుపరచాలన్నారు. వాహనాల వినియోగంపై అనుమతి పొందాలన్నారు. అభ్యర్థి నామినేషన్ సందర్భంగా దాఖలు చేసే ఫార్మ్-26 అఫిడవిట్ లో తప్పని సరిగా అన్ని అంశాలు పూరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యయ నియంత్రణకు సంబంధించిన బుక్ లెట్‌తో పాటు షామియానా, కుర్చీలు, బల్లలు, మైకు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, భోజనం, హోటల్ రూమ్స్, వాహనాల అద్దె తదితర వాటికి సంభందించి నిర్ధారించిన రేట్ కార్డు ప్రతులను అందజేస్తూ అట్టి ధరలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకున్నారు. అదేవిధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, రేడియోలలో ప్రకటనలకు సంబంధించి సమాచార శాఖ నిర్ధారించిన రేట్ కార్డులను వారికి అందజేశారు. వ్యయ నియంత్రణను కట్టుదిట్టంగా



అమలుపర్చుటకు ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకున్నదన్నారు. అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలను తనిఖీ చేస్తామని, క్షేత్ర స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పట్టుకుంటారన్నారు. ఖర్చులకు సంబంధించి మూడు సార్లు క్రాస్ చెక్ చేస్తారన్నారు. ఎస్‌టిపి ఐటి శాఖ వారు పట్టుకున్నా డబ్బులకు సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి అప్పగిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ -పాపన్నపేట

విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలను అవసరమని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్యా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉదయమే విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరు కావడంతో పూర్తిగా పండగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలతో విద్యార్థులు, టీచర్లు కలిసి బతుకమ్మలను అమర్చారు. ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా కరెస్పాండెంట్ సుమన్, నిటలాక్షప్ప, గౌరమ్మకు పూజ చేసి సంబరాలు ప్రారంభించారు. బతుకమ్మ ఆటలతో పాటు. డిజె పాటలకు అనుగుణంగా కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో వసుంధర, ఇందిరా. అనురాధ, ప్రియాంక, నవనీత, స్రవంతి, శీలా, నిర్మల, రోజా, వనజ సుజాత, రేణుక, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ ఎండీ బాఖర్, ప్రధాన ఉపాధ్యాయుడు మురళి మోహన్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, హుషారుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులందరూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా చైర్మన్ బాఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బ్రతుకమ్మకు విశిష్టమైన స్థానం ఉందని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బ్రతుకమ్మ వేడుకలను నిర్వహిస్తుందని, ఇలాంటి వేడుకలు తమ పాఠశాలలో ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. పాఠశాలలో కుల మతాలకతీతంగా విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొనడం దేశ సంస్కృతికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు ఇతర మతాలు, సంప్రదాయాల పట్ల మంచి భావన ఏర్పాడడానికి, పర మత సహనానికి ఈ వేడుకలు ఎంతో దోహద పడతాయన్నారు. రాష్ట్ర సంస్కృతి అయిన గంగా జమున సంస్కృతిని పిల్లల్లో విద్యార్థి దశ నుంచే నేర్పడం ఎంతో అవసరమన్నారు. దసరా సెలవులలో సమయం వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయుడు మురళి విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చందర్ రావు, వెంకటేశ్వర శర్మ ఉపాధ్యాయురాల్లు దీప, స్వప్న, పల్లవి, పావని, లావణ్య, సంతోషి రాణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని మోడల్ స్కూల్లో విద్యార్థులు గురువారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పలు రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ పాటలు ఆడారు. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటల పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ తొలి రోజు బతుకమ్మను పేర్చి స్కూల్ ఆవరణలో విద్యార్థినీలు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో ఎంతో ఆనందంగా నిర్వహించారన్నారు. తెలంగాణలో అత్యంత వైభవంగా చేసుకునే స్త్రీల పండుగ బతుకమ్మ అని కొనియాడారు. నేటితో బతుకమ్మ పండుగను 9 రోజులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలు బతుకమ్మ ఆడుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ అరుణ, విజయ్,





స్వామి, నరసయ్య, బాల నరసయ్య పావని, ప్రమీల వినోద్, శ్వేత పాల్గొన్నారు.

చోరీకి గురైన 15 మొబైల్ ఫోన్లు అప్పగింత

- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

నవతెలంగాణ-మెదక్



మెదక్ జిల్లా వ్యాప్తంగా చోరికి గురైన మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ ద్వారా పోలీసులు గుర్తించారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను జిల్లా అదనపు ఎస్పి మహేందర్ బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న, చోరికి గురైన 15 మొబైల్స్‌ను బాధితులకు అప్పగించారు. మొబైల్ ఫోన్ పోయినా, చోరికి గురైనా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకోవాలని తెలిపారు. పోయిన మొబైల్స్‌ను సీఈఐఆర్ నందు రిజిస్టర్ చేయడం ఒక సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ పోర్టల్ నిర్వహణకు సంబంధించి అన్ని పోలీస్ స్టేషన్ల నందు పోలీసు నోడల్ అధికారులను నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోర్టల్‌పై ప్రజలకు అవగాహన కల్పించామని, జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న, చోరికి గురైన 15 మొబైల్స్‌ను రికవరీ చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు ఎవరైనా మొబైల్స్ పోగొట్టుకున్న, వారి మొబైల్ చోరీకి గురైన వెంటనే సంబంధిత వివరాల్లో ఐఎంఈఐ మొబైల్ నంబర్, బిల్, మీ సేవా రశీదు, పోలీస్ స్టేషన్, మండలం, జిల్లా, రాష్ట్రం, పిన్ కోడ్ మొదలగు వివరాలతో ఈ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. ఇలా నమోదు చేయడం వల్ల ఫోన్ ఐఎంఈఐ బ్లాక్ చేయబడి ఫోన్ పని చేయదని, ఇందులో ఎవరైనా సిమ్ కార్డ్ వేసుకుంటే ట్రేసబులిటి రిపోర్ట్ వస్తుందని, దీని ఆధారంగా పోయిన మొబైల్ లొకేషన్ గుర్తించి స్వాధీనం చేసుకోవచ్చన్నారు. పోయిన సెల్ ఫోన్‌లను అశ్రద్ధ చేస్తే ఫోన్లో ఉన్న వ్యక్తి గత సమాచారం, ఆధారాలు దొంగిలించి నష్టాన్ని కలగజేస్తాయని తెలిపారు. ఇది వ్యక్తి గత భద్రతకు, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్‌లతో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, ప్రజలు ఎవరైనా మొబైల్స్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ నూతన అప్లికేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ దిలీప్ కుమార్, ఐటి కోర్ కానిస్టేబుళ్లు విజయ్, మహేందర్ పాల్గొన్నారు.

బజారున పడిన బతుకులు

- ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు
- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి ఇండ్లు కూల్చివేత



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా కేంద్రం నుంచి రామయంపేట, నిజాంపేట మండలాల మీదుగా వరంగల్ జిల్లా హసన్పర్తి వరకు నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నందున రోడ్డు వెడల్పులో భాగంగా మండల కేంద్రానికి చెందిన తిరునహరి యాదమ్మ, తిరునహరిలత, తిరునహరి నరహరి, తిరునహరి అంజయ్య, తిరునహరి శ్రీనివాస్‌లకు ఒకే కుటుంబానికి చెందిన ఇండ్లు పూర్తిగా కోల్పోవడంతో ఎలాంటి ఆధారం లేక రోడ్డున పడ్డారు. బాధితులు యాదమ్మ, లతలు మాట్లాడుతూ మాకు ఉండడానికి ఇంటి స్థలం లేక ఎక్కడ నివసించాలో తెలవక మా బతుకులు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము, అత్తమామలు వంద సంవత్సరాల నుంచి ఇదే ఇంటిలో నివసిస్తు హోటల్ పెట్టుకొని జీవనం కొనసాగించే వారమన్నారు. ఇప్పుడు ఇల్లు కోల్పోవడంతో ఎక్కడ బతకాలో తెలియడం లేదన్నారు. రేక్కాడితేగాని డొక్కాడని బతుకులనీ, బీడీలు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కూలి పని చేసుకుని బతకాలే తప్ప, ఎలాంటి ఆస్తిపాస్తులు లేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, అధికారులు తమపై కనికరించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేసి, తమకు ఇండ్ల స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ప్రశాంత్, నరారి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

- పేదలకు ఇళ్ళు అందేలా చర్యలు చేపట్టాలి
- కలెక్టర్‌కు పిర్యాదు చేసిన జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్



నవతెలంగాణ-మెదక్

డబుల్ బెడ్రూం ఇళ్ల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో జరిగిన డబుల్ బెడ్రూం ఇళ్ల అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల జాబితాను తహశీల్దార్‌కు జెడ్పీటీసీ సభ్యునిగా అడిగితే నిర్లక్ష్యపు సమాధానం చెప్పడమే కాకుండా మీకు చెప్పాల్సిన అవసరం లేదనడం ఎంతవరకు సమంజసమన్నారు. నిజాంపేట మండలంలో ప్రజాప్రతినిధులకు గౌరవం లేదన్నారు. ప్రజలతో ఎన్నుకోబడ్డ జెడ్పీటీసీగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డబుల్ బెడ్రూం ఇండ్లు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన తహసీల్దార్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలో చర్చించకుండా హడావిడిగా ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఏది అడిగిన అధికారులు ఎమ్మెల్యే పేరే చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. అర్హులకు ఇళ్లు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్,బీజేపీ నాయకులు మహిపాల్ రెడ్డి, రాహుల్, శశాంక్, శ్రీకాంత్, లింగరాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేవైఎం మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-నార్సింగి





రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. అందులో భాగంగా తమ తమ పార్టీ క్యాడర్‌ను పెంచుకునే దిశలో ప్రయత్నాలు మొదలు పెట్టాయి. మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ కాంగ్రెస్ ఎంపీటీసీ బండారు సంతోష ఇటీవల ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సమక్షం లో బీఆర్ఎస్ లో చేరగా ఇప్పుడు నార్సింగి పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు శిర్న అభిలాష్ జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, యువత అభ్యున్నతి కోసం ప్రణాళికల పట్ల ఆకర్షితులై బీజేవైఎంను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఈ సారి దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి భారీ మెజార్టీ రావడం ఖాయమన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కందారి నవీన, మండల యూత్ అధ్యక్షుడు రాజశేఖర్ లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన గుండె పోచయ్య, అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఆయన గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
శుక్రవారం 13 అక్టోబరు 2023 www.navatelangana.com

జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు





నవతెలంగాణ-మద్దూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పూలను ఆరాధ్య దైవంగా పూజిస్తూ బతుకమ్మను పేర్చి తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు అందరూ ఒకే చోట చేరి ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నుంచి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు

నవ తెలంగాణ-సిద్దిపేట : బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని 13 నుంచి సెలవులు ఉన్నందున ప్రజల ప్రయాణ సౌకర్యం కొరకు సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు నడవబడునని సిద్దిపేట డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సహాయం కొరకు సికింద్రాబాద్ బస్ స్టేషన్‌లో అధికారులు ఉండి సహాయం అందిస్తారని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా బస్సులో ప్రయాణించిన ప్రయాణికులకు ఈనెల 21 నుంచి 23 వరకు తిరిగి, 28 నుంచి 30 ప్రయాణించిన 5 గురు మహిళా, 5 గురు పురుషులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 9,900 నగదు బహుమతులు అందించనున్నారని తెలిపారు. ప్రతి బస్టాండ్‌లో గిఫ్ట్ బాక్సులు అమర్చామని, ప్రయాణం ముగించుకున్న తర్వాత టికెట్ వెనకాల మీ పేరు, మొబైల్ నెంబర్ రాసి డ్రా బాక్స్‌లో వేయాలని సూచించారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు













నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ లోని శ్రీ వాణీ టెక్నో స్కూల్‌లో గురువారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు పాల్గొన్నారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, కోలాటాలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్ సత్యం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువైన బతుకమ్మ పండుగపైన అవగాహన కల్పించేందుకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్ ఉన్నత పాఠశాలలో...

పట్టణంలోని రెండవ వార్డులోని కేసీఆర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలు తెచ్చి బతుకమ్మను, గౌరమ్మలు పేర్చి బతుకమ్మ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దారం ఉమాదేవి, ఉపాధ్యాయులు భాస్కర్, యాదగిరి, వంగ వెంకటరాంరెడ్డి , శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, స్వరూప రాణి పాల్గొన్నారు.

కాకతీయలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు....

కాకతీయ టెక్నో హైస్కూల్లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ..విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మన తెలంగాణ రాష్ట్ర పండగ బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం కోమటి చెరువు వద్దకు ఉపాధ్యాయులతో విద్యార్థులతో వెళ్లి బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌తో పాటు గాజులపల్లి, లింగరాజు పల్లి, సూరంపల్లి, దొమ్మాట, కోనాపూర్, తిరుమలాపూర్‌లోని వివిధ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారి



నరసవ్వ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి నిదర్శనమైన పండగ బతుకమ్మ పండగ ఇది ఆడబిడ్డలకు అతి పెద్ద పండుగ అన్నారు. చిన్న దశలోనే పిల్లలకు మన రాష్ట్ర పండుగలు గురించి పూర్తి అవగాహన ఉండాలని మన సంస్కృతి గురించి విద్యార్థులకు సంపూర్ణంగా తెలియాలనే ఉద్దేశంతో పాఠశాల స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రాథమిక పాఠశాల ప్రజ్ఞాపూర్‌లో బతుకమ్మ సంబరాలు ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పువ్వులను తీసుకుని వచ్చి బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో విద్యార్థినీలు ఆడిన బతుకమ్మ ఆటలు పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమ్మ ప్రేమలత, భాగ్యమ్మ, వంట కార్మికులు లక్ష్మీకళ్యాణి, విద్యార్థులలో కలిసి ఆనందోత్సవాలలో మునిగిపోయారు.

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేబర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఎర్రవల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్, అన్నపూర్ణ, శ్రావణి, జ్యోతి, నాగలక్ష్మి, స్వాతి, సుదిష్ణ, తదితరులున్నారు.



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలపరిధిలోని వివిధ పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. అన్ని పాఠశాలలకు ఈ నెల 13 నుంచి 25 వరకు దసరా సెలవులు ఇవ్వడంతో పాఠశాల చివరి పని దినంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు నిర్వహింహించారు. ఉదయాన్నే విద్యార్థులు తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మ పేర్చారు. సాయంత్రం ఆటపాటలతో ఆడారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. 13వ తేదీ నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిన సందర్భంగా 12వ తేదీన పాఠశాలలో విద్యార్థుల తల్లులు, గ్రామ సర్పంచ్ కటికే సంధ్యా జానీ. విద్యార్థులు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పాఠశాలలోనే బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆట ఆడి గ్రామంలోని బతుకమ్మ చెరువులో వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ రావు, నాగరాజు, పులి రాజు, మంజుల, విమల, శిరీష ఎస్ ఎం సి చైర్మన్ నర్సింలు బాబు తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుల అక్రమ తొలగింపులు ఆపాలి

- 3వ రోజుకు చేరుకున్న సమ్మె
- సెక్యూరిటీ గార్డులకు మద్దతు
- సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట పరిధిలోని సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. గురువారం ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ సోలార్ ప్లాంట్‌లో సెక్యూరిటీ గార్డ్స్‌గా 18 మంది పనిచేస్తున్నారన్నారన్నారు. కానీ ఈ మధ్యలో సరస్వతి సేఫ్ హ్యాండ్స్ కంపెనీ వారు ఇద్దరూ సెక్యూరిటీ గార్డ్స్‌ను అక్రమంగా తొలగించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే అక్రమ తొలగింపులను ఆపి 18 మంది సెక్రెటరీ గార్డ్స్‌లను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకనుకూలంగా కనీస వేతనాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. సోలార్ ప్లాంట్ యాజమాన్యం, సెక్యూరిటీ గార్డ్స్ యాజమాన్యాలు వెంటనే స్పందించి అక్రమ తొలగింపులను నివారించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, నాయకుల సాజిద్ సోలార్ పార్క్ సెక్యూరిటీ గార్డ్స్ ప్రశాంత్, బాలకిషన్, ప్రవీణ్, బాబు, రవి, వెంకటేశ్, మహేష్, శేకర్, పర్శరాములు, చంద్రకాంత్, దిలీప్, మోసీన్ బాబా, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

- జాయింట్ డైరెక్టర్ కు వినతి

నవతెలంగాణ-నంగునూరు

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురు వారం సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టు రైతులు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి, జనగామ మార్కెట్లలో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా సుమారు 15 రోజుల నుంచి నెల రోజుల వరకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టుగూళ్ళు అమ్మిన రోజే రైతులకు మార్కెట్లో డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టుపురుగులకు వినియోగించే మందులను, పరికరాలను సబ్సిడీపై రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య ఉపాధ్యక్షులు పిఎస్. యాదగిరి, సహాయ కార్యదర్శి దేవయ్య, కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు బొగ్గుల నరసింహులు, బి.ఆంజనేయులు, ఎల్ .సంతోష్ రెడ్డిరైతులు పాల్గొన్నారు.

నేడు జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక స్టేడియంలో అండర్ 14 ,16 ,18 , 20 బాలబాలికలకు వేరువేరుగా 400, 800,1500,2000 మీటర్స్ పరుగు , లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో అంశాల్లో సెలక్షన్స్ ట్రయల్స్ ఉంటాయని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కర్రోల్ల వెంకట స్వామి గౌడ్‌లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఇందులో ప్రతిభ చూపించిన వారు ఈనెల 26 , 27న సూర్యాపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఆసక్తి గల వారు ఎస్ఎస్ సి మెమో లేదా తహసిల్దార్ ద్వారా పొందిన పుట్టిన ధ్రువ పత్రం తీసుకొని రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9704661898, 9704061543 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

లక్షతో కేసీఆర్ గెలుపు ఖాయం

- కౌన్సిలర్ బొగ్గుల చందు



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసిఆర్ లక్ష మెజార్టీతో గెలుస్తారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి పోటీ చేస్తుండడంతో విజయం ఖాయమన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి కృషితో దళితవాడ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. దళితవాడలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పూర్తి చేశామన్నారు. వార్డుకు కావలసిన అభివృద్ధి పనులను చేస్తూ తగిన నిధులు కేటాయిస్తున్నారని, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక దృష్టితోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వార్డులో పర్యటిస్తూ కావాల్సిన పనులు చేయాలని సూచనలు సలహాలిస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో ఈనెల 15న జరిగే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని గురువారం హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డు కౌన్సిలర్ మోజు రమాదేవి రవీందర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న సమావేశం ఏర్పాటు చేశారు. బహిరంగ సభకు భారీ ఎత్తున జనాన్ని తరలివచ్చేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ ,బొజు రమాదేవి రవీందర్, పెరుక భాగ్య రెడ్డి, గోవింద రవి, గూల్ల రాజు, బొల్లి కల్పన, జనగామ రత్నమాల, మిరియాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎర్రోల్ల శ్యాం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల నూతన తహసీల్దార్‌గా ఎర్రోల్ల శ్యాం బుధవారం బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక విధులు నిర్వర్తించడానికి బదిలీపై వచ్చానని గురువారం తహసిల్దార్ శ్యాం తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటేద్దాం సోనియమ్మ రుణం తీర్చుకుందాం

- ఆగిన అక్కన్నపేట అభివృద్ధి
- గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులు పూర్తికాలే.
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంద్రాల దాము.



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని యూత్ కాంగ్రెస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పాంద్రాల దాము అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులను సంబంధించి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండలం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, పేరుకే మండలం కానీ ఒక్క ప్రభుత్వ ఆఫీస్ కూడా కట్టిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే నట్టేట ముంచారని తెలిపారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు నీరందిస్తామన్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ కనీసం ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేదని తెలిపారు. రాత్రికి రాత్రి రైతులపై దౌర్జన్యం చేసి ఖాళీ చేయించి, రైతులకు బేడీలు వేసిన చరిత్ర ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కే దక్కుతుందన్నారు. మాటలకు, పేపర్లకే అభివృద్ధి పనులు పరిమితమయ్యాయని, కానీ పేద ప్రజలకు అందింది ఏమీ లేదన్నారు. ఎలక్షన్స్ వచ్చినప్పుడే అభివృద్ధి పనులు గుర్తుకు చేసుకునే బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో నమ్మరన్నారు. గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు పేరుతో ప్రజల్ని మరింత మోసం చేశారన్నారు. ఏ పథకాలు వచ్చినా అది బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే చెందిందన్నారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా, ప్రతి నోటిఫికేషన్ లీకేజీల పర్వం కొనసాగిందని నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల ఏ విధంగా అభివృద్ధి చెందాయో ఆ విధంగా హుస్నాబాద్ అభివృద్ధి ఎందుకు చెందలేదని, కేసీఆర్‌కు ఎంతో దగ్గర అని చెప్పుకునే సతీష్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి బాట పట్టించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప, బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు తప్పనిసరిగా అమలు అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవెల్లి గ్రామంలో 6 గ్యారంటీలకు సంబంధించిన కార్డులతో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చీకట్ల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, గిరిమల్ల రాజు, బిక్షపతి, బాలయ్య, వెంకటమల్లు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-దౌల్తాబాద్: మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన పడిగే రాజవ్వకు గురువారం రూ.40 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ నాయకులు పంజా స్వామి, చింతగింది మంజూం, మాజీ ఎమ్మెల్సీ పారూక్ హుస్సేన్ ఆదేశంతో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్రహ్మానంద రెడ్డి, మాదారు శ్రీను, పంజా కనకయ్య, పూసపల్లి యాదగిరి, పంజా కరుణాకర్, బోయిని అశోక్, కొత్త రాజు, మారుపాక నారాయణ, పంజా శ్రీను పాల్గొన్నారు.

అభయ హస్తం వరించేది ఎవరికో..?

- దుబ్బాక కాంగ్రెస్ టికెట్ బీసీ వర్గానికా.. రెడ్డి సామాజిక వర్గానికా.?
- కాంగ్రెస్ అధిష్టానం చేతిలో అభ్యర్థుల జాబితా







నవతెలంగాణ- దుబ్బాక

ఉద్యమాలకు పురిటి గడ్డ దుబ్బాక. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో దుబ్బాక గడ్డ రాష్ట్రంలోనే కీలకపాత్ర వహించింది. దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి, దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ల తర్వాత ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు 2020 లో దుబ్బాకలో జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచాడు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై తమదంటే తమ పార్టీ జెండా ఎగరవేయాలని బీజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వూవిల్లువూరుతున్నారు.ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా దుబ్బాకను రెడ్డి సామాజిక వర్గం పాలిస్తుంది. ఈసారి కాంగ్రెస్ అధిష్టానం బీసీ వర్గానికి చెందిన కత్తి కార్తీక గౌడ్‌కు ఇస్తుందా? లేక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డికే ఇస్తుందా.? అన్న కుతుహలంతో కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. ఆరు నూరైనా తమ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డికే టికెట్ వస్తుందని ఆయన వర్గీయులు, లేదు తమ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డికే వస్తుందని ఆయన గ్రీయులు చెప్తున్నారు. కాదు కాదు తమ నాయకురాలికే వస్తుందని కత్తి కార్తీక గౌడ్ శ్రేణులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ దుబ్బాకలో కాంగ్రెస్ టికెట్ ఎవరికి వరిస్తుందోనన్న ఆసక్తి నెలకొంది. ఈ విషయమై దుబ్బాకలో తీవ్ర చర్చ సాగుతుంది.

దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇన్ విలేజ్ లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజగోపాల్ పేట ఎస్ఐ మోహన్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధనోపాధ్యాయురాలు వినోద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ్‌పాండే ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు "లైఫ్ స్కిల్స్, ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం పొందేలాగా శిక్షణ ఇవ్వడం కోసం పుస్తకాలను, వర్క్ పుస్తకాలను ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సేవలను ఈ సంస్థ అధ్వర్యంలో జరుతుండగా మన రాష్ట్రంలో నిజామాబాద్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలోని సెలెక్టెడ్ ప్రభుత్వ పాఠశాలలో స్కిల్ ఇన్ విలేజ్ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని సంస్థ ఉపాధ్యాయులు గందమల యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎనభై ఏళ్ళు నిండిన వారికి ఇంటి వద్దనే ఓటు



నవతెలంగాణ-నంగునూరు

ఎనభై సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే ఓటు వేసుకునే వెసులు బాటు కల్పించారని తహశీ ల్దార్ అనిల్ కుమార్ పేర్కొ న్నారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎనభై సంవత్సరాలు నిండిన వారి ఇంటి వద్దకు వెళ్ళి ఫారం 12డీ ఇవ్వాలని బీఎల్ఓలకు సూచించారు. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికి ఫారం 12డీ ఇచ్చి ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ఓటర్లకు వివరించాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు రుక్మిణి రెడ్డి, సిబ్బంది, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామ మాజీ వార్డు సభ్యుడు బబ్బూరి శ్రీనివాస్ గౌడ్ (50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. గురువారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,రైతు బంధు సమితి గ్రామాధ్యక్షులు జాలని బాలనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యారా మల్లేశం, నాయకులు రాందాస్ గౌడ్, రాములు గౌడ్, తోట సత్తయ్య తదితరులున్నారు.

కేసీఆర్ బహిరంగ సభను అడ్డుకుంటాం

- అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ఈ ఫుల 15వ జరిగే కేసీఆర్ బహిరంగ సభను అడ్డుకొని ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీములు, స్కాములు, కేసులతో నడిపించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నిర్వహించిన ప్రతి పరీక్ష ఒకవైపు పేపర్ లీకు కావడం, మరోవైపు పరీక్షలు రద్దు కావడం వల్ల రాష్ట్రంలోని నిరుద్యోగ యువత తీవ్ర మనోవేదనకు గురవుతుందని విచారం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సీఎం పర్యటనను అడ్డుకొని రణరంగం సృష్టిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు మొలుగూరి హరికృష్ణ, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు రాగుల శ్రీనివాస్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు గడిపే సుజిత్, వేముల శ్రావణ్, గూళ్ల సృజన్, మొలుగురి శ్రీమన్, బోయిని శ్రీనివాస్, బేజ్జంకి వీరయ్య, చెరవేని ప్రదీప్ మరియు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లిలో బీఆర్ఎస్ నాయకుల సమావేశం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 15న కేసీఆర్ బహిరంగ సభకు పొట్లపల్లి గ్రామం నుంచి వేయి మందిని తరలించాలని సూచించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ సతీష్ కుమార్ మూడోసారిగా ఎమ్మెల్యే గెలిపించి కేసీఆర్‌కు కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాం రెడ్డి, మాజీ ఎంపిటిసి గడ్డం మల్లయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ సలీం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ సయ్యద్ సఖి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్, మార్క అనిల్ గౌడ్, నాంపల్లి శంకర్, రాచపల్లి, శీను, చుక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో "గులాబీ జాతర" కు సన్నాహాలు

- సీఎం కేసీఆర్ సభకు విస్తృత ఏర్పాట్లు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ఎక్కడ చూసినా గులాబీ సైన్యాలు కదం తొక్కుతున్నాయి. గులాబీ సైనికుల పదఘట్టనలతో హుస్నాబాద్ మారుమోగుతోంది. హుస్నాబాద్ గులాబీ వర్ణాన్ని సంతరించుకుంటోంది. గులాబీ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ఈ నెల 15న హుస్నాబాద్ నుంచే ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న విషయం తెలిసిందే. అత్యంత చారిత్రాత్మకంగా జరగనున్న ఈ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మంత్రి హరీష్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ హుస్నాబాద్ సందర్శించి బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ స్థాయి ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయిలో నుండి ఎంత జనసమీకరణ చేయాలనే విషయమై సూక్ష్మ స్థాయి ప్రణాళిక చేస్తున్నారు. సభ మైదానం వద్ద వాహనాలతో చదును చేస్తున్న పనులను, హెలిప్యాడ్ నిర్మాణ పనులు గురువారం ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పర్యవేక్షించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాలు నిర్ణయించారు.

అందరి దృష్టి హుస్నాబాద్ పైనే....

సీఎం కేసీఆర్ ఈ నెల 15 న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేసిన తర్వాత నేరుగా హుస్నాబాద్‌కు వచ్చి బహిరంగ సభలో పాల్గొననున్నారు. దీంతో అందరి దృష్టి హుస్నాబాద్ పైనే ఉంది. సీఎం కేసీఆర్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలు, నృత్యాలతో సందడి చేస్తూ అన్ని గ్రామాల నుంచి జనం కదిలేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా అన్ని గ్రామాల నుంచి యువత పెద్ద ఎత్తున కదిలేలా ఎమ్మెల్యే యువనేత ఇంద్రనీల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా మండలాల నుండి బైక్ ర్యాలీలు నిర్వహించి సభకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

గులాబీ వ్యూహమిదే

హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల శంఖారావాన్ని సీఎం పూరించనున్నారు. లక్షమందితో బహిరంగ సభను హుస్నాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని స్థానిక గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ సభ ద్వారా హుస్నాబాద్‌లో తిరుగులేని శక్తి బీఆర్ఎస్ పార్టీకే ఉందనే.. సంకేతాలు ఇవ్వాలని ఆ పార్టీ భావిస్తోంది. హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రకటించారు. సీఎం కేసీఆర్ కు అత్యంత సన్నిహితునిగా ఉన్న రాజ్యసభ సభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు కొడుకు వొడితల సతీష్ కుమార్ మూడోసారి గెలిచి "హ్యాట్రిక్ విజయం" నమోదు దిశగా ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే హుస్నాబాద్‌ను అభివృద్ధి చేసింది తామేనని, గతంలో ఇక్కడ ఉన్న తీవ్ర కరవు పరిస్థితులను మార్చేశామని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. ఏ పార్టీకి లేని బలం, బలగం బీఆర్ఎస్ పార్టీకి ఉన్నాయని, లక్ష యాభైవేల మంది వివిధ పథకాల లబ్ధిదారులు తమవైపు ఉన్నారని, అలాగే మచ్చలేని వ్యక్తిత్వం ఉన్న నేత ఎమ్మెల్యేగా ఉన్నారని తమ విజయం ఖాయమని గులాబీ సైనికులు స్పష్టం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ సభ తర్వాత గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారంతో పాటు చివరి పదిహేను రోజులు మహిళలు, యువతతో పెద్ద ఎత్తున డోర్ టూ డోర్ క్యాంపెయినింగ్ అన్ని గ్రామాల్లో ఉధృతంగా నిర్వహించి తమ సత్తా చాటాలని గులాబీ నేతలు భావిస్తు న్నారు. ఇంకా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఖరారు కాకముందే, ఎన్నికల ప్రచారం ప్రారంభించి ప్రత్యర్థులకన్నా అందనంత ఎత్తున ఉన్నామనే సంకేతాలు గులాబీ పార్టీ ఇస్తోంది.

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థినీ విద్యార్థులు చట్టాలు వాటి విలువలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ సెయింట్ మెరిస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా బాధ్యత అన్నారు. షీటీమ్, పోలీసుల ఏ విధంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు అనే అంశం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి చట్టాల గురించి అవగాహన ఉండాలని బాలికల మహిళల రక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు బాలికలు కష్టపడి చదివి ఎన్నో ఉన్నత స్థానాల్లో స్థిరపడుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని చదవాలని సూచించారు. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ, ఆన్లైన్ లో ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగంలోకి తెచ్చామన్నారు. ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో ఆర్టిసి బస్సులలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీ టీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా ఇబ్బందికి గురిచేసిన వెంటనే 100, 112, 1098, షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి ఎం. రమేష్, సిబ జాన్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, విజయపాల్ రెడ్డి, అధ్యాపకులు, గజ్వేల్ డివిజన్ షీటీమ్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు











నవతెలంగాణ-కొండపాక

పువ్వులను పూజించే గొప్ప వేడుక బతుకమ్మ పండుగ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని కొండపాక ఎంపీడీవో రాంరెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక పాఠశాల కుకునూరుపల్లిలో జరిగిన ముందస్తు బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలను 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి చిహ్నంగా నిలుస్తున్న బతుకమ్మ పండుగను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, రామచంద్రం, శంకర్, శ్రీనివాస్, శ్రీ చరణ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- దుబ్బాక

పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే సాంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందని, ఆడబిడ్డలు సంబరంగా నిర్వహించుకునేది బతుకమ్మ పండుగ అని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి పేర్కొన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15 వార్డులో దిశ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 15వ వార్డు కౌన్సిలర్ పల్లె మీనా రామస్వామి గౌడ్, మహిళా ఉపాధ్యాయ బృందం, చిన్నారులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి బతుకమ్మ ఆడారు. మున్సిపల్ ప్రజలు ఈ బతుకమ్మ పండుగను సంబరంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలోని సాయి జిడిఆర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పాఠశాల యజమాన్యం సోమేశ్వర్ రెడ్డి, మనోజ్ కుమార్, సుందాస్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఆటలు పాటలతో అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకమ్మ సంబరాలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందన్నారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సద్దుల బతుకమ్మను తలపించే విధంగా అలరించారని తెలిపారు.

నవతెలంగాణ-తొగుట

రెండు రోజులలో ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మసాన్ పల్లి మధిర గ్రామం వడ్డెర కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టియూ మండల అధ్యక్షులు పి.రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చల్ల శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ తంగేడు, గునుగు, చామంతితోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారని తెలిపారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయరాలు రజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో మరోసారి బీజేపీదే విజయం

- ఆశీర్వదించండి దుబ్బాక అభివృద్ధి చేసి చూపిస్తా.
- ఎన్నికల ప్రచారం ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో బీజేపీ విజయం ఖాయమని ఎమ్మెల్యే రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఉపఎన్నికల మాదిరిగానే నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అచ్చుమాయి పల్లె, కమ్మర్‌పల్లె, ఆరేపల్లి గ్రామాలలో గురువారం బీజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రచారం ప్రారంభించారు. గ్రామాలలో కుల సంఘాలు ఆయనకు డప్పు చప్పులతో, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారం రోడ్ షో కార్యక్రమాన్ని చేపట్టారు. గెలిచిన రెండున్నర ఏళ్లలో అనునిత్యం దుబ్బాక ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గం ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దుబ్బాకలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పుడు ఎప్పుడు కూడా దుబ్బాక పేరు అసెంబ్లీలో వినబడని స్థితి ఉండేదని, తాను గెలిచిన తరువాత అసెంబ్లీలో దుబ్బాక సమస్యలను ప్రస్తావించానన్నారు. ఈ శాసనసభ ఎన్నికలలో మరో సారి దుబ్బాక ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. గెలిచిన రెండున్నర ఎండ్లలో దుబ్బాకలో మొదటగా వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోరకు మంత్రి హరీష్ రావుతో కొట్లాడి ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి సంవత్సరాలు గడిచిన లబ్దిదారులకు ఇవ్వడంలో బీఆర్ఎస్ పార్టీ జాప్యం చేశారని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేసిందని ఆయన తెలిపారు. ఈ ఎన్నికలలో మరో సారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వలు పార్టీల నుంచి సుమారు 60 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరానికి వివిధ రాష్ట్రాల కేడెట్లు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర హబ్‌లో స్పెషల్ నేషనల్ ఇంటీగ్రేషన్ యన్ సీ సీ క్యాంపు ప్రారంభించారు. గురువారం ఈ కార్యక్రమనికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యన్ సీ సీ కెడెట్లు శిబిరానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ కల్నల్ సునీల్ అబ్రహం హాజరై మాట్లాడుతూ ఈ శిబిరానికి జమ్మూ అండ్ కాశ్మీర్, లడక్, బీహార్, జార?ండ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు అండ్ అండమాన్ నికోబార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అండ్ గోవా,తెలంగాణ, ఢిల్లీ, గుజరాత్ , మధ్య ప్రదేశ్ అండ్ ఛత్తీస్గఢ్, ఒరిస్సా, ఉత్తర్ ప్రదేశ్, సిక్కిం, కేరళ అండ్ లక్షద్వీప్‌ల నుంచి సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్ నకు చెందిన కాడేట్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రతీ రాష్ట్రం నుండి ఇద్దరు యన్ సీ సీ ఆఫీసర్లు శిబిరానికి వచ్చినట్లు డిప్యూటీ కమాండర్ కల్నల్ పీ యస్ నందా తెలిపారు. శిక్షణా నిర్వహణకు సంగారెడ్డి బెటాలియన్ నుండి సుబేదర్ మేజర్ సురేందర్ గరుంగ్, సుబెదార్ శివశంకర్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ భవాని, లెఫ్టినెంట్ మనోజ్, పాల్గొన్నారు.

బీసీలు రాజకీయంగా ఎదగాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

బీసీలు రాజకీయంగా ఎదగాలని బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 140 కోట్ల జనాభాలో సగభాగం బీసీలే ఉన్నారని, మొన్న బీహార్ రాష్ట్రంలో కులగనణ చేస్తే ఆ రాష్ట్రంలో 63% బీసీలు ఉన్నట్లు లెక్క తేలిందన్నారు. అదేవిధంగా అన్ని రాష్ట్రాలలో కులగణన చేస్తే దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్క తేల్తుందన్నారు. 545 ఎంపీలకు గాను అన్ని రాజకీయ పార్టీలు 275 ఎంపీ స్థానాలకు టికెట్లు ఇవ్వవలసి వస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా బీసీలకు ముఖ్యమంత్రిగా అవకాశం రావడం లేదని, అన్ని పార్టీలకు అధ్యక్షులు ఓసీలు ఉండటం వల్లే బీసీలకు ఈ దరిద్ర పరిస్థితి వచ్చిందని, కాబట్టి బీసీలు రాజకీయంగా ఎదగాలని ఆయన తెలియజేశారు. నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గాదాస్ రాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి అనంతస్వామి, మండల కార్యదర్శి పోలోజు రాజేందర్, సత్తయ్య, తంగళ్ళపల్లి కనకయ్య, పెసరు రాజు పాల్గొన్నారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతులు హైదరాబాదులోని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ లత కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టు రైతులు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలగిరి, జనగామ మార్కెట్లలో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పట్టుగూళ్ళు అమ్మిన రోజే రైతులకు మార్కెట్లో డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టుపురుగులకు వినియోగించే మందులను, పరికరాలను సబ్సిడీపై రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ విషయమై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య ఉపాధ్యక్షులు పిఎస్. యాదగిరి , సహాయ కార్యదర్శి దేవయ్య , కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు బొగ్గుల నరసింహులు, బి.అంజనేయులు ఎల్. సంతోష్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

నేడు పీఆర్‌టీయూ జిల్లా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేట

పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం 13న ఉదయం 10 గంటల నుంచి కొండ భూదేవి గార్డెన్‌లో నిర్వహించనున్నామని జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, మల్లు ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి, అతిథులుగా పిఆర్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావుల హాజరవుతున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర జిల్లా బాధ్యులు , ప్రాథమిక సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలనీ కోరారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 65.18 లక్షలు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఖజానాకు భక్తులు వేసిన కానుకలతో 62 రోజులలో హుండీ ద్వార రూ 65,18, 785 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి బాలాజీ తెలిపారు. గురువారం స్వామి వారి ఆలయ ముఖ మండపంలో ఆలయంలో హుండీలనూ మెదక్ జిల్లా దేవాశాఖ పరిశీలకులు రంగరావు, ఆలయ ఈవో బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది. శివరాకృష్ణ సేవసమితి సభ్యులు లెక్కించారు. నగదు రూ. 65,18,785, విదేశి కరెన్సీ నోట్లు 11, మిశ్రమ బంగారం 25 గ్రాములు, మిశ్రమ వెండి 4కిలోల 500 గ్రాములు, పసుపు బియ్యం 10 క్వింటాళ్లు వచ్చాయని చెప్పారు. నగదును స్థానిక బ్యాంక్‌లో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వైరాగ్యం అంజయ్య, గంగా శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కాసులబాద్ యువత బీజేపీకి రాజీనామా



నవతెలంగాణ-మిరు దొడ్డి

మండలంలోని కాసులబాద్ గ్రామానికి చెందిన 20 మంది బీజేపీ యువత ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి యువత పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీకి కార్యకర్తలు పునాది లాంటి వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుమ్మల బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గురుకులంలో జోనల్ స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-మిరుదొడ్డి

అల్వాల్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయం కళాశాలలో ఈ నెల 13 నుంచి 16 వరకు జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు మెదక్ ఈస్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ నిర్మల గురువారం తెలిపారు. 9వ జోనల్ మీట్‌లో భాగంగా సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు చెందిన 12 గురుకులాల్లోని 1020 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. అండర్-14, 17, 19 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, క్యారమ్స్, చెస్, హ్యాండ్బాల్, అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. పోటీల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సుజాత, లక్ష్మి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని ది మాస్టర్ మైండ్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రత్యేకత గురించి వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం పోషకమహాశయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్ లలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత, కొంకటి నళిని దేవి, గోవింద రవి, గాదెపాక రవీందర్, స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ గంగరవేణి రవి, అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు కే.శ్రీదేవి, ఆర్.పద్మావతి, సి.ఇందిర, ఏ.రేణుక, విద్యార్థిని విద్యార్థులతో కలిసి తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి కోలాహంగా బతుకమ్మ ఆడారు. ఈ సంబరాల్లో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం సాదత్ అలీ,శ్రీనివాస్ గౌడ్, శ్రీదేవి, వెంకట కృష్ణమా చారి, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, నరేష్, బాలకృష్ణ, ఆర్.పద్మావతి, చంద్రశేఖర్, రాజేందర్, సిఆర్ పి టి.నవీన్, పాల్గొన్నారు.

రామకోటి స్థూపానికి స్థలం ప్రకటించాలి

నవతెలంగాణ-గజ్వేల్: పట్టణంలో స్థాపించిన ధార్మిక సేవా సంస్థ శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు గురువారం అద్దాల మందిరం వద్ద తెలంగాణ బీజేపీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు కప్పర ప్రసాదరావు రామకోటి పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి లోక కళ్యాణార్థం రామకోటి రామరాజు రామకోటి లిఖిత మహా యజ్ఞాన్ని చేపట్టారు. 100 కోట్ల లిఖిత సంఖ్యను పూర్తి చేయించారు. వీరి కోసం ప్రభుత్వం తొందరలోనే అర ఎకరం రామకోటి మహా స్థూపానికి స్థలం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో రామ భక్తుల ఉద్యమం తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజెపి మేనిఫెస్టో సభ్యులుగా ఉన్నానని సలహాలు సూచనలు కూడా అందరికి అడిగి తీసుకుంటున్నామని అందరు కూడా ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ బూత్ అధ్యక్షుడు పాతర్ల నర్సింలు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరారు..గురువారం పోతారంలోని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఎంపీ చేతుల మీదుగా గులాబి కండువా వేసుకున్నారు. నర్సింలు మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చుమాయపల్లి ఉపసర్పంచ్ పర్స దేవరాజ్ ముదిరాజ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్స సత్యం ఉన్నారు.